3 నెలల్లో సీవరేజీ టన్నెలింగ్

ప్రాజెక్టు పూర్తి చేయాలి

జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

సిటీబ్యూరో, జూన్10, (నమస్తే తెలంగాణ): వివిధ ప్రాంతాల్లో నిర్మాణదశలో ఉన్న సీవరేజీ టన్నెలింగ్ ప్రాజెక్టు పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా వరకు ట్రెంచ్‌లెస్ టెక్నాలజీతో నిర్మిస్తున్న సీవర్ ట్రంక్ మెయిన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కింగ్‌కోఠి, కాచిగూడ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగంపెంచి 40 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అవసరమైతే రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టాలని అన్నారు. అనంతరం కాచిగూడ చౌరాస్తా నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ వరకు రోడ్డు అంతర్భాగంలో నిర్మించిన ట్రంక్ మెయిన్ మ్యాన్‌హోళ్లపై సీసీరోడ్డు, రోడ్డు డివైడర్‌లు నిర్మించడంతో వాటి గుర్తింపు కష్టతరంగా మారిందని అధికారులు ఎండీకి నివేదించారు. దీంతో కాచిగూడ నుంచి రైల్వేస్టేషన్ వరకు అధికారులతో కలిసి పర్యటించారు. సమీపంలోని షాపు యజమానులతో మ్యాన్‌హోళ్ల వివరాలను అడిగి, ఏయే ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల నిర్మాణం జరిగిందో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించారు. తీసుకున్న సమాచారంతో మ్యాన్‌హోళ్లను గుర్తించి డీ-సిల్టింగ్ పనులు చేపట్టి అంబర్‌పేట్ ఎస్టీపీకి అనుసంధానం చేయాలని అధికారులకు ఆదేశించారు. బషీర్‌బాగ్ వద్ద మిగిలిన 200 మీటర్ల టన్నెలింగ్ పనులు ఆగస్టులో మొదలుపెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు జీఎం కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫెర్టిలిటీ సెంటర్‌లో వివాహిత మృతి..

వైద్యుల నిర్లక్ష్యమే కారణముంటున్న కుటుంబీకులు

శేరిలింగంపల్లి, జూన్ 10: కొండాపూర్‌లోని ఓ ఫెర్టిలిటీ సెంటర్లో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కర్రలపాడు గ్రామానికి చెందిన ఆళ్ల మధు, వాణిల పెద్ద కూతురు ఆళ్ల పల్లవి(28)ని ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన జేతిని నరేశ్‌కు ఇచ్చి వివాహం చేశారు. పల్లవి, నరేశ్‌లు ఐటీకారిడార్‌లో వేర్వేరు కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తూ.. గోకుల్ ప్లాట్స్‌లో నివాసం ఉంటున్నారు. నాలుగేళ్లైన సంతానం కలుగక పోవడంతో కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని ప్లాన్ బీ ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారు. రెండు నెలలుగా వివిధ పరీక్షలు నిర్వహించి..గర్భసంచిలో గోడ అడ్డుగా ఉందని, సర్జరీ చేయాలని ఫెర్టిలిటీ సెంటర్ గైనకాలజిస్ట్ డాక్టర్ దాత్రి సూచించారు. మంగళవారం భర్త నరేశ్‌తో కలిసి ఫెర్టిలిటీ సెంటర్‌కు వెళ్లారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డాక్టర్ దాత్రి, అసిస్టీషియా డాక్టర్ శ్రీనివాస్‌లు సర్జరీ చేశారు. సర్జరీ పూర్తయిన తరువాత ఒక్కసారిగా పల్స్ పడిపోయిందని, సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకుండా పోయి మృతి చెందిందని డాక్టర్లు చెప్పారు. అయితే.. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే పల్లవి మృతి చెందిందని, ఆస్పత్రిలో సరైన మౌలిక వసతులు లేవని మృతురాలి బంధువులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఫెర్టిలిటీ సెంటర్‌కు చేరుకున్నారు. పల్లవి తల్లిదండ్రులను ఆస్పత్రికి రప్పిస్తున్నామని, వారి నుంచి ఫిర్యాదు తీసుకున్న తరువాతే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాపురాల్లో బాడీషేమింగ్ చిచ్చు ..!

- కొంపముంచుతున్న అవహేళనలు..
- దూరం పెంచుతున్న సూటిపోటి మాటలు..
- ఆత్మహత్యలు, విడాకులకు దారితీస్తున్న వివాదాలు
- మహిళా స్టేషన్లకు పెరుగుతున్న పంచాయితీలు

సిటీబ్యూరో, జూన్ 10(నమస్తే తెలంగాణ):

- హైదరాబాద్‌కు చెందిన భార్యాభర్తలకు పెళ్లయి నాలుగేళ్లు. ఇద్దరు పిల్లలు. సాఫీగా సాగిన కాపురంలో భర్త ఈసడింపులు పెరిగాయి. భార్యను లావుకు తగ్గట్టుగా సంసారాన్ని నడపాలంటూ, రెండు ఉద్యోగాలు చేయాలంటూ సూటిపోటి మాటలు అనడం మొదలుపెట్టాడు. కొన్నిరోజులకు రెండు కుటుంబాల ఫంక్షన్లలో కూడా ఇవే కామెంట్స్ చేశారు. ఇదేంటని అడిగితే చేయి చేసుకుని లావెక్కావంటూ హేళన చేశాడు. దీంతో మహిళా పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు తన భర్త వ్యవహారాన్ని చెప్పి ఫిర్యాదు చేశారు.
- ముషీరాబాద్‌కు చెందిన ఒక నవ వధువు ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. చిన్నప్పుడు గుండె ఆపరేషన్ జరిగిన విషయం దాచిపెట్టారంటూ భర్త వేధించడంతో ఆమె ఆత్మహత్య చేసుకుంది. యువతి తల్లిదండ్రులు తమ కూతురు విషయంలో హాస్పిటల్ రిపోర్ట్‌లు చూపించినా భర్త వినకపోగా ఆమె తల్లిదండ్రులను అవమానించడంతో ఆమె తట్టుకోలేకపోయింది. తనకు అనారోగ్యం లేకున్నా ఉన్నదంటూ హేళన చేయడమే కాకుండా తన తల్లిదండ్రులను అవమానించడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నదని పోలీసులు చెప్పారు.
- నగరానికి చెందిన ఓ యువకుడు వైద్యవృత్తిలో స్థిరపడ్డాడు. కొంచెం లేటయినా ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌తో వివాహం సెటిలయింది. ఎంగేజ్‌మెంట్ అయిన తర్వాత కొన్నిరోజులకు ఆ యువతి వివాహం వద్దంటూ క్యాన్సిల్ చేసింది. కారణం అబ్బాయికి బట్టతల ఉందంటూ చెప్పడమేనని తెలిసింది. దీంతో ఆ వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తే అసలు విషయం తెలిసి అవాక్కయ్యారు.
- నగరానికి చెందిన యువకుడికి సూర్యాపేట యువతితో వివాహమైంది. ఆ యువతికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుందనే ఆశతో పెళ్లి చేసుకున్నాడు. రెండేళ్లు కాపురం చేసిన తర్వాత ఆమెకు ఉద్యోగం రాకపోవడంతో హేళన చేయడం మొదలుపెట్టాడు. మొదట్లో ఉద్యోగం రాలేదని, ఆ తర్వాత నల్లగా ఉన్నావంటూ చెప్పి కాపురం చేయలేనంటూ పుట్టింటికి పంపాడు. అప్పుడు నాజూగ్గా కనిపించిన భార్య ఇప్పుడు నల్లగా కనిపించిందంటే ఉద్యోగం కారణమా.. ఇంకేమైనా ఉందా అంటూ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేశారు. అయినా అతను ఒప్పుకోకపోవడంతో కోర్టుకెళ్లారు.

హైదరాబాద్ నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్లకు వస్తున్న ఫిర్యాదుల్లో ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. నగరంలోని ఏడు మహిళా పోలీస్‌స్టేషన్లలోని ఒక్కో స్టేషన్‌లో వారంలో వచ్చే కనీసం పది కేసుల్లో ఇలాంటివి రెండు నుంచి మూడు కేసులు ఉంటున్నాయని పోలీసులు చెప్పారు. గతంలో ఇటువంటివి లేవని, ఇటీవల కాలంలో ఈ తరహా ఫిర్యాదులు పెరిగిపోయాయని వారు పేర్కొన్నారు. సంతోషంగా సాగాల్సిన కాపురాల్లో బాడీషేమింగ్ చిచ్చు పెడుతోంది. ఒకరిని ఒకరు నిందించుకుంటూ చేజేతులా సంసారాన్ని నాశనం చేసుకుంటున్నారని పోలీసులు చెప్పారు. ముఖ్యంగా నల్లగా ఉన్నావని, లావెక్కుతున్నావని, పెళ్లి సమయంలో ఉన్నట్లుగా లేవంటూ భార్యాభర్తల మధ్య సూటిపోటి మాటలు పెరిగి విడాకుల వరకు వెళ్తున్నారు. పెళ్లి పీటలపై నాజూగ్గా కనిపించిన యువతి పిల్లలు పుట్టాక లావెక్కిందని బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో, పార్టీలకు వెళ్లాలంటే నామోషీగా ఉంటుందన్న కారణంతో ఓ ప్రబుద్ధుడు విడాకులు ఇవ్వడానికి తయారయ్యాడని, అతనికి ఎంత కౌన్సెలింగ్ ఇచ్చినా ఒప్పుకోవడం లేదని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కౌన్సెలర్లు చెప్పారు. భార్యాభర్తల్లో ఒకరిపై ఒకరు పైచేయి సాధించాలనే లక్ష్యంతో తప్పటడుగులు వేస్తున్నారని, పరస్పరం మానసిక, శారీరక లోపాలను ఎత్తిచూపుతూ కలహాల కాపురం కొనసాగిస్తున్నారని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

నవ దంపతుల్లో మరీ ఎక్కువ..!

కొత్తగా పెళ్లి చేసుకున్న దంపతుల్లో ఈ సమస్యలు మరీ అధికంగా ఉంటున్నాయని మహిళా పీఎస్ అధికారి ఒకరు చెప్పారు. పెళ్లయిన ఆరు నెలల్లోపే మహిళా పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆమె తెలిపారు. ప్రధానంగా ఇద్దరు ఉద్యోగులు ఉన్న దగ్గర పెళ్లైన నాలుగైదు నెలలు బాగానే ఉన్నప్పటికీ తర్వాత ఏదో ఒక సాకుతో బాడీషేమింగ్ చేసుకుంటున్నారని, ఒకరిపై ఒకరు చేసుకునే విమర్శలతో పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు చేసుకోవలసిన పరిస్థితి వస్తున్నదని ఆ మహిళా అధికారి పేర్కొన్నారు. కోటిఆశలతో కొత్త సంసారంలోకి వచ్చినవారు ఆ సంతోషాన్ని ఎక్కువ కాలం అనుభవించడం లేదని ఇటీవల స్టేషన్లకు వస్తున్న కేసులే నిదర్శనమని ఆమె చెప్పారు. ఇద్దరూ విద్యావంతులు, ఉద్యోగస్తులే కావడంతో ఎవరికి వారే స్వతంత్రంగా బతుకుతామన్న ధీమాతో గొడవలు పడుతున్నారని, సర్దుకుపోలేక, సర్దిచెప్పేవాళ్లు లేక పోలీస్ కౌన్సెలింగ్ అయిన తర్వాత కూడా మళ్లీ స్టేషన్‌వరకు పంచాయితీలు పెట్టుకుని వస్తున్నారని ఆమె తెలిపారు. ఈ విషయంలో దంపతులకు పెళ్లి ప్రాధాన్యత తెలిపే ప్రయత్నం చేయాలని, ఒకరిపై ఒకరు ఆధిపత్యపోరు, ఇగో సమస్యలతో ఇబ్బందిపడకుండా పెద్దలు చూడాలని ఆ పోలీస్ అధికారి చెప్పారు.

పశు సంక్షేమానికి కృషి చేయాలి

అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

సిటీబ్యూరో, జూన్ 10 (నమస్తే తెలంగాణ): పశువుల సంరక్షణ, పశు సంక్షేమం మన బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. మూగజీవాల పట్ల ప్రేమ చూపాలని, వాటి సంరక్షణ, సంక్షేమం కోసం సంబంధిత శాఖ, కమిటీ సభ్యులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. కమిటీ సభ్యులు గోశాలలను సందర్శించి.. పశువుల స్థితిగతులు తెలుసుకోవాలని అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పశువుల పరిరక్షణపై అవగాహన కల్పించాలని, రక్షణ చర్యలకు సినిమా హాళ్లలో ప్రకటనలు వేయాలని పేర్కొన్నారు. పశు సంరక్షణలో జీహెచ్‌ఎంసీ అధికారులు కీలకపాత్ర పోషించాలని తెలిపారు. అటవీశాఖ ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జంతువుల అక్రమ రవాణాపై జిల్లా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో ఎస్‌పీసీఏకు 500 నుంచి1000 గజాల భూమిని కేటాయిస్తామని తెలిపారు. ఎస్‌పీసీఏ నాన్ అఫిషల్ వైస్ ప్రెసిడెంట్ స్వామి భగవాన్ దాస్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జీహెచ్‌ఎంసీ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వాజిద్, విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురికి జీవనదానం

రాజు(ఫైల్)

ఖైరతాబాద్, జూన్ 10 : తాను మరణిస్తూ ఆ యువకుడు ఏడుగురికి జీవనదానం చేశాడు. జీవన్‌దాన్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీభూషణ్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం, హనుమాన్‌పేటకు చెందిన రాలపల్లి రాజు (24) ఈ నెల 6న ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపు తప్పి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాజును కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా, చికిత్స అందిస్తున్న వైద్యులు ఈ నెల 9న బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. రాజు శరీరం నుంచి కాలేయం, ఊపిరితిత్తులు, రెండు మూత్రపిండాలు, కార్నియాలు, గుండెను సేకరించారు.

అర్జెంట్‌గా అవసరం ఉందంటూ టోకరా..

బంజారాహిల్స్, జూన్ 10: స్నేహితురాలి ఫోన్ నంబర్‌తో మెసేజ్‌పెట్టి అర్జెంట్‌గా డబ్బులు కావాలంటూ వైద్యురాలికి టోకరా వేసిన సైబర్‌నేరగాళ్లపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..యూసుఫ్‌గూడలోని తిరుమల అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న డా.వరలక్ష్మికి గతనెల 15న ఆమె ఫ్రెండ్ డా.మౌనిక పేరుతో మెసేజ్ వచ్చింది. తనకు అత్యవసరంగా రూ.42వేలు పంపమని, సాయంత్రానికి తిరిగి ఇస్తానంటూ మెసేజ్‌లో కోరింది. మెసేజ్‌లో సూచించిన నంబర్‌కు జీపే ద్వారా రూ.42వేలు పంపించిన డా.వరలక్ష్మి.. స్నేహితురాలు డా.మౌనికకు స్క్రీన్‌షాట్ తీసి పంపించింది. కాసేపటికి మౌనిక ఫోన్‌చేసి.. తన ఫోన్ గంటక్రితం హ్యాక్ అయిందని చెప్పింది. దీంతో అదే రోజున సైబర్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమానంతో భార్యను చంపేశాడు..

పరారీలో నిందితుడు

చంపాపేట, జూన్ 10 : వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో భార్యను చున్నీతో ఉరివేసి హత్య చేశాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది... పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా, కొమ్మనపల్లి గ్రామానికి చెందిన మరియ దాసుకు సరూర్‌నగర్ భాగ్యనగర్ కాలనీకి చెందిన తకాడ అమ్ములుతో 2013లో వివాహం జరిగింది. అప్పటినుంచి వారు లింగోజిగూడ డివిజన్, భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు పాప మహి అశ్విని (11), బాబు(7) . కాగా.. కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకోగా.. తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి దంపతులిద్దరూ మరోసారి గొడవ పడ్డారు. దీంతో మరియ దాసు ఆవేశంతో చున్నీతో భార్య అమ్ములు మెడకు ఉరేసి హత్య చేశాడు. మంగళవారం ఉదయం అమ్ములు తండ్రి అర్జున్‌కు సమాచారం అందజేసి అక్కడి నుంచి పరారయ్యాడు. వెంటనే వారు వచ్చి చూడగా కూతురు మృతి చెంది ఉన్నది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ లా గ్రాడ్యుయేట్ల స్టైఫండ్ పెంపు

అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సిటీ బ్యూరో, జూన్ 10 (నమస్తే తెలంగాణ): ఎస్సీ లా గ్రాడ్యుయేట్లకు ఆర్థిక సహాయం కింద చెల్లించే స్టైఫండ్, వన్‌టైమ్ గ్రాంట్‌ను పెంచుతున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా ఉపసంచాలకులు ప్రకటించారు. హైదరాబాద్‌లో గతంలోని 8 సీట్లకే పరిమితం కాకుండా అర్హత కలిగిన లా గ్రాడ్యుయేట్లందరికీ శాచురేషన్ మోడ్‌లో పథకాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా స్టైఫండ్ రేట్‌ను నెలకు రూ.వెయ్యి నుంచి రూ.మూడు వేలకు పెంచుతున్నామని చెప్పారు. డిజిటల్ పుస్తకాలు, కంప్యూటర్, ఫర్నిచర్, లాయర్ డ్రెస్‌కు ఒకేసారి గ్రాంటుగా అభ్యర్థికి రూ.6వేల నుంచి రూ.50 వేలకు పెంచుతామన్నారు. అదేవిధంగా బార్ కౌన్సిల్‌లో నమోదు రుసుంను రూ.585 నుంచి కౌన్సిల్ వసూలు చేసే వాస్తవ రేటుకు పెంచుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలోని అర్హులైన ఎస్సీ లా గ్రాడ్యుయేట్లకు 'అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్'లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలు మించరాదని తెలిపారు. దరఖాస్తుకు జులై 31 చివరి తేది అని చెప్పారు.

సఖీ కేంద్రం నుంచి ఇద్దరు బాలికలు పరార్

దుండిగల్, జూన్ 10: సఖీ కేంద్రం నుంచి ఇద్దరు బాలికలు పరారయ్యారు. ఈ సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... సూరారం డివిజన్, రాజీవ్ గాంధీనగర్‌లో సఖీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇందులో ముగ్గురు బాలికలు ఆశ్రయం పొందుతుండగా మంగళవారం తెల్లవారుజామున 2 నుంచి 3 గంటల ప్రాంతంలో ఇద్దరు బాలికలు బయటకు వెళ్లిపోయారు. అయితే కేంద్రం నిర్వాహకురాలు లిల్లీ గ్రేస్ ఉదయం 6 గంటల ప్రాంతంలో చూడగా ఇద్దరు బాలికలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి చెరువు అభివృద్ధికి హైడ్రా సహకారం..

సిటీబ్యూరో, జూన్ 10(నమస్తే తెలంగాణ): చర్లపల్లి జైలు ప్రాంతంలో ఉన్న 58 ఎకరాల చెరువును ఆధునీకరించడంలో హైడ్రా సహకారం కావాలంటూ జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డా.సౌమ్యమిశ్రా కోరారు. ఈ మేరకు మంగళవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో సౌమ్యమిశ్రా సమావేశమయ్యారు. చర్లపల్లి జైలు ప్రాంతంలో ఉన్న చెరువు వీడియోలను హైడ్రా బృందానికి జైలు అధికారులు చూపించారు. హకీంపేట నుంచి గొలుసుకట్టు చెరువులతో అనుసంధానమైన చర్లపల్లి చెరువుకు మురుగునీరు కలవకుండా డైవర్ట్ నాలా ఉందని హైడ్రా ఇంజినీరింగ్ అధికారులు చెప్పారు. చెరువు చుట్టూ దాదాపు 3కిలోమీటర్ల మేర నడకదారి అందుబాటులోకి వస్తుందని, చుట్టూ పాత్‌వే, మినీపార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యాలు కల్పించడంతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అందరికీ వినియోగంలోకి వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు చర్లపల్లిలోని పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామాజిక బాధ్యత కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని సౌమ్యమిశ్రా తెలిపారు. ఈ సమావేశంలోనే చెరువు అభివృద్ధి బాధ్యతలను హైడ్రా అధికారులకు అప్పగించిన కమిషనర్..తాము చేస్తున్న చెరువుల అభివృద్ధి పనుల వీడియోలను చూపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861. NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325347

OLD AGE HOME



★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శర్మ: 7901456214. NT-325272

PLOT FOR SALE

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

★శ్రీశైలం హైవేలో RRR దగ్గరలో DTCPలో ప్లాట్లు ఇప్పుడు 8,000/- రూపాయలుగల గజం ప్లాట్లు కేవలం 4,000/- రూపాయలకు ఇవ్వబడును. Ph: 9177619716. NT-343067

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

WANTED

★"Plot Ammu - Gift Pattu" immediate Requirement Vacancies: Marketing Directors/ AGM / GM / CEO / Executives / Telecallers/ Digital Mktg. Professionals / Receptionist/ PRO's. Note: Attractive Commissions, *Exiciting Gifts*, *Foriegn Trips*. Ph: 8886666913. NT-336389

CHANGE OF NAME

★We Shri DEVARAPALLI VENKA REDDY and Smt. DEVARAPALLI PHANI KUMARI, Resident of Flat No. 501, HRC Pride, Road No. 1, Brundavan Hills, Rajadhani Public School, Nizampet, Medchal-Malkajgiri, Telangana-500 090, have Changed our Son's Name from DEVARAPALLI SHRI HAANVEET REDDY to DEVARAPALLI VENKATA VYSHVIK REDDY for all our purposes. NT-2228

★I, THERESAMMA GUHA, W/o. Late Sujoy Guha, R/o. Flat No. 1206, Tower No. 12, NCC Urban one Power Welfare Society, Osman Sagar Road, Kokapet, Narsingi, Gandipet, R.R. Dist-075, T.G. Changed My Name as TERESAMMA GUHA for all future purposes. NT-342987

★I, P.MAHESWARI, W/o. Dhanapandi K, R/o. H.No. 4/16A, Sakkarapatti, Usilampatti (T), Nattarmangalam, Madurai, T.N-625 532, have Changed My Name from P.MAHESWARI to D.MAHESWARI, vide Affidavit Dt: 10-6-2025, before Sec-bad Court. NT-336394

★I, SUSAMMA JOSEPH, W/o. Olakkapadil Kurian Joseph, R/o. of H.No. 8-41/14, Mcdowell Colony, New Hemanagar, Boduppal, Medchal-Malkajgiri District shall henceforth be known as Susan Jose Affidavit No. 42AA 441797 sworn before Notary Dated 03-May-2025. NT-9727

CHANGE OF NAME

★I, NENAVATH SRINU, S/o. Pandhy, H.No. 12-1-273, Anand Nagar, Bandlaguda, Nagole, Uppal (M), Medchal-Malkajgiri Dist., T.S-500 068. Changed My Daughter Old Name is NENAVATH PAVANI, New Name is NENAVATH POOJA for all purposes. NT-350678

★I, T.M. VIJAY KUMAR, S/o. T.V. Mohan Rao, R/o. H.No. 234, Lal Bazar, Near Lal Bazar Post Office, Trimulgherry, Hyderabad-500 015, TG. My Name and my Father Name was wrongly mentioned as VIJAY KUMAR TELUKUNTA and MOHAN RAO TELUKUNTA which is incorrect. But, my Name & My Father correct Name shall henceforth be known as MOHAN VIJAY KUMAR TELUKUNTA, S/o. Venkatamohan Rao Telukunta. NT-336392

★I, VIJAY LAKSHMI TELUKUNTA, W/o. Mohan Vijay Kumar Telukunta, R/o. H.No. 234, Lal Bazar, Near Lal Bazar Post Office, Trimulgherry, Hyderabad-500 015, TG. My Name was wrongly mentioned as LAKSHMI TELUKUNTA which is incorrect. But, my correct Name shall henceforth be known as VIJAY LAKSHMI TELUKUNTA, W/o. Mohan Vijay Kumar Telukunta. NT-336393

★I, KORRA BABU NAIK, S/o. Late K.Malya, R/o. H.No. 105-1, Tuija Bhavani Colony, Injapur (V), Abdullapurmet (M), R.R. Dist., T.G. My Daughter Name wrongly mentioned in Aadhar Card as KORRA HARSHITHA, have Changed My Daughter Name as KORRA HARSHINI. NT-343049

★I, BOKKA SADANAND REDDY, S/o. Bokka Janardhan Reddy, R/o. H.No. 10-1-80/2, B.J.R. Residency, Padma Nagar, Karmanghat, R.R. Dist., T.S-500 079. I declare that I Changed My Name as "BOKKA SADANANDD REDDY" for all future purpose. NT-343080

★I, BOKKA VYSHNAVI REDDY, D/o. Bokka sadanandd Reddy, R/o. H.No. 10-1-80/2, B.J.R. Residency, Padma Nagar, Karmanghat, R.R. Dist., T.S-500 079. I declare that I Changed My Name as "BOKKA VAISSHNAVI REDDY" for all future purpose. NT-343081

LOST

★I, DONTHA GOPAL, S/o. Dontha Ramdas, R/o. H.No. 2-2-156, Hanuma Sai Nagar, Uppal (V) & (M), M-M Dist-039. I have Lost My Original Link Document No. 2061/2008, while travelling from Peerzadiguda to Uppal. If found, pls. Contact: 8106804411. NT-325350

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (+5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

రంగారెడ్డిజిల్లా : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209